


సౌందర్యాన్ని చూసి కలవర పడే వాళ్ళలో నేనొకడని. సముద్రపు ఒడ్డున చక్కని ప్రకృతి రమణీయకతతో వెల్లి విరిసే మేన్షన్సులో అడుగుపెట్టగానే నా జీవితక్రమమే మారి పోయినట్లు అనిపించింది. రకరకాల స్త్రీ పురుషులు మెరుపుతీగలలా సంచరిస్తూ వుండేవారు. వాళ్ళందరికీ ఏంపనో, ఎందుకోసం అలా తిరుగుతూ వుంటారో నాకు మొదట్లో అర్థం కాలేదు. 20 వ శతాబ్దపు నాగరికత అంతా ఆభవనంలో నిండి వున్నట్లు కనిపించేది. ఒకరిమధ్య ఒకరికి ఏవిధమైనఆరమరికలు, స్త్రీపురుష వివక్షత నాకు అక్కడ కనిపించలేదు. విశాలమైన హాలులో స్త్రీలు పురుషులు కూర్చుని కబుర్లు చెప్పుకొనేవారు. టేబిలుటెన్నిస్, పింగ్ పాంగ్, కేరమ్స్, పేక మొదలైన ఆటలు ఆడుకొనేవారు. మరికొందరు తమగదులలో పాటలు పాడుకొనేవారు. కొన్నిగదులలోంచి రేడియో సంగీతం వినిపిస్తూ ఉండేది. ఏ పారిస్ నగరంలోనో కొత్తగా అడుగు పెట్టినట్లనిపించింది నాకు.

ఇద్దరు యువతీయువకులు నాముందు నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు. ఆ యువతి సన్నగా, పొడవుగా, అందంగా వుంది. ఆమె ముఖంలో ఓ విధమైన చిలిపితనం, ఆకర్షణ కనిపించాయి. ప్రపంచంలో యిలాంటి స్త్రీలు చాలా అరుదుగా వుంటారు. వాళ్ళను చూసి ప్రతిమనిషీ కలవర పడతాడు. అలాగే నేనూ ఒక క్షణం ఆశ్చర్యపోయి వూరుకున్నాను. వూరుకోక చేసేదేముంది గనక?

అత్యల్పకాలంలోనే అక్కడిచాలా మందితో నాకు పరిచయం కలిగింది. వాళ్ళతోపాటు నేనూ హాలులో కూర్చుని ఏ పత్రికో చదువుకొంటూ వుండేవాణ్ణి.

‘మీకు ఆటలు రావా? ఎప్పుడూ చదువుతూ కూర్చుంటారేం?’

వీణ మీటినట్టు మధురంగా ధ్వనించిన ఆ మాటలకు తల ఎత్తి చూశాను. ఆమె నాముందున్న కుర్చీలో కూర్చుని నాకేసి చిరునవ్వుతో ప్రశ్నార్థకంగా చూస్తోంది.

'నాకు ఒంటరిగా చదువుకోవడమంటే యిష్టం' అన్నాను. నా జవాబు ఆమెకు తృప్తి కలిగించినట్లు లేదు. ఆమె కూడా టేబిలు మీది పత్రిక తీసి చదువుకోసాగింది. అప్పుడే ఆటముగించిన మరో యిద్దరువచ్చి మా మధ్యవున్న రెండు కుర్చీలలోనూ కూర్చున్నారు. రౌండు టేబిలు చుట్టూ మేం నలుగురం కూర్చుని వున్నాం. ఆ యిద్దరిలోనూ ఒకడు ఆమెను ఉద్దేశించి 'చూడండి సుమిత్రాదేవిగారూ! మేం చాలా అలిసిపోయాం. మాకు కొంచెం కాఫీ ఇప్పిస్తే చాలా సంతోషిస్తాం!' అన్నాడు.

ఆమె చిరునవ్వుతో అతని విజ్ఞప్తిని మన్నించింది. మరో ఐదునిముషాలలో కాఫీ వచ్చింది. మేం నలుగురం కాఫీ తీసుకున్నాం. ఆమె తిరిగివస్తానని లోనికి వెళ్ళింది.

'నువ్వు ఎప్పుడూ ఆమెచేత కాఫీ తెప్పిస్తావేం?'

'ఫరవాలేదు. బాగా డబ్బున్నఆమె. మనకు కాఫీ యిప్పించినంతమాత్రాన ఆమెకేం నష్టంరాదు.'

'చాలామంచిది. అందరితో సరదాగా వుంటుంది.'

వాళ్ళ నాన్నగారికి యీమె అంటే ఎక్కువప్రేమ. యీమె యిష్టానికి ఆయనెప్పుడూ ఎదురుచెప్పరు. ఎంత డబ్బు కావాలన్నా పంపుతూవుంటారు.'

'స్త్రీకి డబ్బూ స్వేచ్ఛా రెండూ వుంటే కొంప మునిగిపోదూ?'

'యీమెవిషయంలో మాత్రం నీసందేహానికి ఆస్కారంలేదు. యీమె అంత మంచి ప్రవర్తనగల యువతి నాకు కనిపించలేదంటే నమ్ము!'

యింతలో ఆమె ఒకపుస్తకం తీసుకొనివచ్చింది. వాళ్ళు ప్రసంగాన్ని ఆపుచేశారు.

వాళ్ళ మాటల్నిబట్టి నాకు సుమిత్ర మీద సదభిప్రాయం కలిగింది. యిటువంటామెతో పరిచయం కలిగినందుకు నాలోనేను సంతోషించాను. అయితే మొదటిసారి యీమె అందాన్ని చూసే నేను కలవరపడినది. యీమె ప్రవర్తన చాలా మంచిదని వాళ్ళు అంటున్నారు.

"ఆకలితో మలమలమాడే కుక్కకు అన్నం పెట్టినట్లయితే అది నిన్ను కరవదు. కుక్కకూ మనిషికీ వుండే పెద్ద భేదమల్లా ఇదే!"

—మార్క్‌ట్వైన్.

"లోకంలో ఏ ఇతర దేశంలోనూ సెక్సుమీద, అమెరికన్‌ల అంత ఎక్కువగా మాట్లాడటంలేదు. సెక్సును వారే కనిపెట్టామన్నంతగా వారు మాట్లాడుతారు!"

—ఒక జర్మన్ నటి.

నాకూ ఎందుకో యీమెను చూస్తే ఆ అభిప్రాయం సరైనదే ననిపిస్తోంది. నేను అకస్మికంగా ఆరోజూనే ఒక నిశ్చయానికి వచ్చాను. సౌందర్యాన్ని వీలైనంత వరకూ దూరాన్నుంచిచూసి ఆనందించడానికి అలవాటు పడాలనుకున్నాను. ఆశయం చాలా మంచిదే, కాని ఆచరణలో యిదిసాధ్యమో కాదో నిర్ణయించే భారం కాలానికి వదిలేశాను. రోజులు దొర్లి పోతున్నయ్.

రోజుకు కనీసం ఒకసారైనా ఆమెను కలుసుకోవడం తటస్థిస్తూవుండేది. సాధారణంగా నేనెప్పుడూ, తీరుబడిగా ఏనవలో,పత్రికో చదువుతూ కూర్చుండేవాణ్ణి. మిగిలిన వాళ్లంతా ఆడుకుంటూ వుండేవారు. కనక ఆమె గత్యంతరం లేక నా టేబిలుముందే కూర్చుని చదువుకుంటూ మధ్యమధ్య నాతో మాట్లాడుతూ వుండేది. కాలక్రమేణా మా యిద్దరిమధ్యా తెరలు తొలిగిపోయాయి. స్నేహితుల్లా ప్రతి విషయం గురించి తేలికగా మాట్లాడుకునేవాళ్ళం.

ఆరోజు ఎండ తీక్షణంగావుంది. చల్లని యీప్రదేశంలోకూడా గాడ్పులు వీచాయి. ఆవేళ నాకెందుకో దిగులుగా వుంది. మనసు సరిగాలేదు. సాయింత్రం మేడదిగి ఒంటరిగా బీచిలో కూర్చున్నాను సముద్రపు అలలు గుర్రాల్లా పరుగెత్తుకు వస్తున్నాయి. రేడియోలోంచి భావగీతం వినిపిస్తోంది. నాకు కొంతదూరంలో చక్కగా అలంకరించుకొన్న యువతులు కొందరు గుంపుగా కూర్చున్నారు. వారికి సమీపంలో మరి కొందరు యువతులు కూర్చున్నారు.

పశ్చిమ ఆఫ్రికాలోని 3,000 అడుగుల ఎత్తున్న బమెండా పర్వతంమీద నివశించే ఫాన్ ఆఫ్ బికామ్ వయస్సు 102 సం. లు; అతనికి 110 మంది భార్యలు.

వారిలో వారికి పోట్లాటలు లేవు. ఎవరిఇళ్ళల్లోవాళ్ళుసుఖంగా ఉంటున్నారు; ఎవరికైనా కష్టంగాఉన్నట్లయితే, వారిఇష్టాను సారంగా వెళ్ళిపోవచ్చు.

ఫాన్ ఒక తెగకు రాజులాంటివాడు. ఆ తెగలోని ప్రధానుల తాలూకు కొన్ని కుటుంబాల్లో ముందుగా జన్మించిన ఆడపిల్లల్ని భార్యలుగా తీసుకునే ఆచారం కిల కాలంగావుంది.

ఇది బహుభార్యాత్వాన్ని ప్రోత్సహించటం కిందికిరాదు. తెగలోని పెద్దలతో జరిగిన వైవాహిక సంబంధాలవల్ల తిరుగుబాట్లు ఉండవు. ఒక విధంగాచూస్తే సామాజిక శాంతిని నిలబెట్టేందుకూ, రాజకీయ కారణంగానే యీపద్ధతి అమలు జరుపబడుతోందని చెప్పవలసి వుంటుంది.

ఎవరిమట్టుకు వాళ్ళు మాట్లాడుకుంటున్నారు. నవ్వుకుంటున్నారు. మధ్యమధ్య ఒకరికేసి ఒకరు చూసుకుంటున్నారు. నేను సముద్రపు కెరటాలకేసి చూస్తూ నాభవిష్యజ్జీవితం గురించి సుఖస్వప్నాలు కంటున్నాను.

'మీరు ఒంటరిగా గంటలకొద్దీ ఎలా కూర్చోగలుగుతారో నాకు ఆశ్చర్యంగా వుంది.'

నేను తిరిగిచూసేసరికి సుమిత్ర నా పక్కన కూర్చునివుంది.

'ఎంతసేపయింది మీరు వచ్చి?' అన్నాను.

'గంటవుతుంది.' అక్కడ మా స్నేహితులు కనిపిస్తే వాళ్ళతో మాట్లాడుతూ కూర్చున్నాను. మీరు యిక్కడకు రావడం కూర్చోడం అంతా నేను చూస్తూనే వున్నాను.' అంది నవ్వుతూ.

'ఎలాగైనా ఆడవాళ్లు మగవాళ్ళ ప్రతి కదలికనూ శ్రద్ధతో గమనిస్తూ వుంటారు.' అన్నాను.

74 సం. ల వయసున్న ఎడ్గార్ టోరిస్ అనే టెక్సాస్ నివాసి మొన్నీ మధ్యనే తన 39-వ బిడ్డకు పితృత్వాన్ని పొందాడు. అతని ఏడవభార్య ఈ కాన్పులో ముగ్గురు బిడ్డల్ని కన్నది. ఒకేభార్యతో వుంటూ ఇంతమంది బిడ్డలకు తండ్రికావటం, రికార్డుగానే భావించబడుతోంది.

'మగవాళ్ళు మాత్రం ఋషులలా కూర్చుంటారంటారా?' అంది కోపంగా.

'ఋషులంతా మగవాళ్ళే!'

యిద్దరం నవ్వుకున్నాం.

చీకట్లు నెమ్మదిగా ఆవరించుకు వస్తున్నై. సముద్రం హోరు పెడుతోంది. పెద్దగాలి వీచింది. ఆ గాలికి యిసుక ఎగిరి ముఖంమీద పడుతోంది. నేను ముఖం పక్కకు తిప్పాను. ఆమె కొంచెం ప్రక్కకు జరిగి ముఖం తిప్పింది. ఇద్దరిముఖాలూ కలుసుకున్నై. వెంటనే యిద్దరం కొంచెం దూరంగా జరిగాం. ఆ స్పర్శకు నాలో ఏదో వికారం కలిగింది. కాని సభ్యత అనే ముసుగులో ఆ వికారాన్ని దాచుకున్నాను. ఆమెకూడా ఏదో ఆలోచిస్తున్నట్లు వుంది. ఆక్షణంలో ఆకస్మికంగా నాకొక కోరిక కలిగింది. యిటువంటి స్త్రీ ఎప్పుడూ నాపక్కనే వుంటే!

'చాలా ఆలస్యం అయ్యింది, యిక పోదాం!'

ఆ మాటలకు నాకు తెలివి వచ్చింది. యిద్దరం కలిసి మేన్షన్స్‌లోకి తిరిగి వెళ్ళిపోయాం. హాలులో కూర్చున్న వాళ్ళు కొంతమంది మాకేసి వింతగా చూశారు.

'నిన్న నేనడిగిన పుస్తకం ఇస్తారా?' అంది ఆమె.

"రండి! యిస్తాను!"

యిద్దరం నారూం దగ్గరకు వెళ్ళాం. తాళంతీసి లోనికి అడుగు పెట్టాను. ఆమెకూడా నావెనుక వచ్చింది. చీకటిగావుంది. స్విచ్ వున్నవైపు వెడుతున్నాను. యిద్దరిభుజాలూ రాచుకున్నై.

అనుకోకుండా ఆమెచేతిని నాచేతిలోకి తీసుకున్నాను. ఆమె మాట్లాడలేదు. ఆమె మౌనాన్ని అంగీకారంగా తీసుకున్నాను. ఆమెను రెండుచేతులతోనూ దగ్గరకు లాక్కున్నాను.

ఆమె బలవంతంగా నన్ను విడిపించుకొని స్విచ్ వేసింది. గది ఒక్కసారిగా వెలుగుతో నిండిపోయింది. ఆమె ముఖంలో కోపం కనిపిస్తోంది. ఆమెకేసి చూడలేక పోయాను. ఆమె చరచరా అక్కడినుంచి వెళ్లిపోయింది.

నా తొందరపాటుకు చాలా విచారించాను. అందాన్ని దూరన్నుంచిచూసి ఆనందించాలన్న నా ఆశయం ఆ క్షణంలో ఏమైపోయిందో నాకు తెలీదు. నా మనసు అవమానంతో కృంగిపోయింది. ఆ రాత్రి నేను సరిగా నిద్రపోలేదు.

మర్నాటి ఉదయం ఎప్పటిలా హాలులోకి వెళ్ళాను. అందరూ కూర్చుని వున్నారు. వారిలో సుమిత్రకూడా కనిపించింది. యిక వాళ్ళదగ్గరకు వెళ్లి కూర్చోడానికి నా మనసు అంగీకరించలేదు. వెనక్కి తిరిగాను.

'వెళ్లిపోతున్నారేం? రండి!'

ఆ గొంతు సుమిత్రది. ఆశ్చర్యంతో తిరిగి చూశాను. ఆమెముఖంలో ఏ భావం కనిపించడంలేదు. ఎప్పటిలా నిర్మలంగా చిరునవ్వుతో ఆహ్వానిస్తుంది. చేసేదిలేక ఆమె దగ్గరకు వెళ్లి కూర్చున్నాను. ఆమె ఒంటరిగా కనిపించినప్పుడు క్షమార్పణ చెప్పాలనుకున్నాను. కాని నాకా అవకాశం కలగకుండానే ఈవిచిత్రమైన సంఘటన జరిగింది.

ఆ సాయంత్రం సుమిత్రతో మరో యువకుడు కనిపించాడు. నేను తొలిసారిగా యీ మేడలో అడుగుపెట్టగానే చూసింది వీళ్లిద్దరినే! యీ యువకుడెవరు? యితను యింతకాలం ఎక్కడ వున్నాడు? యితనికీ సుమిత్రకూ గల పరిచయం ఎటువంటిది? యీ సందేహాలన్నీ ఆ మర్నాడే తీరిపోయాయి.

సుమిత్ర అతనిని నాగదికి తీసుకువచ్చి పరిచయం చేసింది. 'ఈయన నా స్నేహితుడు మూర్తి. ప్రస్తుతం బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నారు. మా పెళ్ళికి మీరు తప్పకుండా రావాలి!'

ఈ చివరిమాటకు నేను చాలా ఆశ్చర్యపోయాను. కాని నాకలవరాన్ని పైకి కనబడనీయకుండా సామాన్య విషయంలా తేలికగా 'ఎప్పుడు పెళ్ళి?' అన్నాను.

> ''సామాన్య భర్త ఒరాంగ్ టాంగ్‌లాటివాడు. ఫిడేలువంటి సున్నితమైన తన స్త్రీనుంచి సంగీతాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తాడు. స్త్రీ మధుర తమమైన ఆనందానికి నిలయం. కాని ఆమెను సక్రమంగా ఉపయోగించుకోకుంటే, ఆనందానికి మారుగా, వ్యధ తయారౌతుంది. ఈ రహస్యాన్ని తెలుసుకోకుండానే దాంపత్యంలో ప్రవేశించటం నేరమేనేమో?''
>
> —బాల్జాక్.

'మరో రెండు నెలలో!' అంది ఆమె.

'బీచికి వెళదాం, రండి!' అన్నాడు మూర్తి ఎంతో పరిచయం వున్నవాడిలా!

ముగ్గురం బీచికి వెళ్ళాం. మూర్తి తన ఉద్యోగం గురించి, తను చదువుకొనే రోజులను గురించి, సుమిత్ర గురించి యింకా ఏవేవో చెబుతున్నాడు. కొద్ది గంటల పరిచయంలోనే అతను సహృదయుడనీ, ఎటువంటి మనిషినైనా యిట్టే పరిచయం చేసుకోగల స్వభావం కలవాడని అర్థం చేసుకున్నాను. మనిషి ఎత్తుగా, పుష్టిగా, ఆకర్షణీయంగా ఉన్నాడు. యిటువంటి యువకుణ్ణి సుమిత్ర ప్రేమించిందంటే ఆశ్చర్యం లేదు. వాళ్ళమీద నాకు కొంచెమైనా అసూయ కలగనందుకు నాకే ఆశ్చర్యంగా వుంది. నేను కోరిన యువతి నన్ను కాదని మరోయువకుణ్ణి ప్రేమించిందంటే నాలో అసూయ కలగవద్దూ! కాని కలగలేదు.

మూర్తి వున్న వారంరోజులూ మేం చాలా హాయిగా గడిపాం. ముగ్గురం పిక్చర్లకు, బీచికి, షికారుకు కలిసి వెళ్లేవాళ్ళం. ఆ వారంరోజుల పరిచయంలోను మూర్తి నాకు చిరకాల స్నేహితుడిలా కనిపించసాగాడు. సుమిత్ర నేను రైల్వేస్టేషన్‌కు వెళ్లి అతనికి వీడ్కోలు యిచ్చి వచ్చాం. సుమిత్ర గురించి నాలో కలిగిన పాతకోరికలన్నీ పూర్తిగా సమసిపోయాయి. ఆమెమీద నాకు మరో విధమైన భావమేమీ లేదు. రోజులు గడిచిపోతున్నాయి.

కాలం ఎప్పుడూ ఒకేవిధంగా గడిచిపోదు. మధ్యమధ్య ఏవో అంతరాయాలు అనుభూతులు, వింతలు, వంతలు వుంటూ వుంటాయి. అపరిచిత వ్యక్తులు ఎవరో ఎదురై ప్రాణస్నేహితులుగా మారిపోతూవుంటారు. కొందరు స్నేహితులు

జపాన్‌లోని యునైటెడ్ స్టేట్స్ మిలిటరీ విమానాశ్రయ సమీపంలో ఛిటోజీ అనబడే ప్రదేశం 'లోకంలోని పాపమంతా కరుడుకట్టిన పట్టణం'గా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ 564 వ్యభిచార గృహాలున్నవి. ఇందులో 2,400 మంది వ్యభిచారిణులు ఉన్నారు. మరో 2,000 మంది స్త్రీలు ఒంటరి జీవితాల్ని గడుపుతూన్న వారుగానో, లేదా అమెరికన్ సైనికులకు స్నేహితురాండ్రగానో ఉన్నారు. జీతాలు ఇచ్చేరోజున మరో 4,000 మంది స్త్రీలు వొచ్చి పడుతూ వుంటారు. అమెరికన్లు ఈ పట్టణానికి 'సెక్స్ సర్కస్' అని పేరుపెట్టారు. ఈ ప్రదేశాలన్నిటినీ మూయించే ఉపాయాల్ని సైన్యాధికారులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. టోకియో టైమ్స్.

రోజురోజుకూ మనకు దూరమైపోతూ వుంటారు. యిది ప్రతివ్యక్తికి నిత్యం అనుభవంలో వున్న విషయమే!

ఆరోజు ఉదయం నేను లేచేసరికి చాలా ఆలస్యమయింది. ఆకాశంనిండా దట్టంగా మబ్బులు కమ్మివున్నాయి. చలిగాలి వీస్తోంది. చిన్నచిన్న చినుకులు పడుతున్నై. గాలికి కిటికీ రెక్కలు రెపరెప కొట్టుకుంటున్నై. చలిఎక్కువ గావుంది. బద్ధకంగాలేచి కిటికీలోంచి బయటకు చూశాను. సౌందర్యదేవత ప్రత్యక్షమైనట్లు దూరంగా ఓ కొత్త యువతి వరండాలో నుంచునివుంది. అట్టే చూస్తూ కిటికీదగ్గరనుంచుని వుండి పోయాను. యింతలో సుమిత్ర ఆమె దగ్గరకు వచ్చింది. యిద్దరూ కలిసి స్నానాలగదివైపు వెళ్లిపోయారు. ఎవరీ కొత్త యువతి? సుమిత్రకు చెల్లెలా? సుమిత్ర అందమైనదనుకుంటే అంతకంటే అందమైన యీమె ఎవరు? ఎందుకు వచ్చింది? ఎంతకాలం వుంటుంది?

మన దేశ నాయకులంతా గర్భనిరోధ మార్గాల్ని అనుసరించమని బోధనలు చేస్తూనే వున్నారు. సంవత్సరానికి 30 లక్షల వొంతున మన జనాభా పెరుగుతూవుంది. 45- సం॥ల వయసుకల్లా తల్లి సరాసరిన 6.6 శిశువులకు మాతృత్వాన్ని వహిస్తూవుంది.

అంతులేని ఆలోచనలలో స్నానం చేసి కాఫీ తాగుతూ కూర్చున్నాను. ఆ సమయంలో సుమిత్ర గదిలో అడుగు పెట్టింది.

"కూర్చోండి!" అన్నాను.

కుర్చీ నాకుదగ్గరగా లాక్కొని కూర్చుంది. ఫ్లాస్కులోని కాఫీగ్లాసులో పోసి ఆమెకు యిచ్చాను.

"మీరేదైనా కొత్త పుస్తకాలు తీసుకువస్తే యివ్వండి. పుస్తకాలు పత్రికలు లేకపోతే అసలు కాలంగడిచేటట్లు లేదు." అంది ఆమె.

"ఆ టేబులుమీదే వున్నాయ్. మీకు కావలసినవి తీసుకువెళ్ళండి." అన్నాను.

ఆమె టేబిలుమీది పుస్తకాలన్నీ చూసి వాటిలో రెండుపుస్తకాలు తీసుకొంది.

"ఉదయం మీతో మరో అమ్మాయిని చూశాను ఆమె మీ స్నేహితురాలా?"

యీ ప్రశ్నకు సుమిత్ర నవ్వుతూ అంది. "అప్పుడే మీకళ్లు నళినిమీద పడినై? ఆమెను మీకు కనిపించకుండా దాచాలనుకుంటున్నాను."

"ఎందుకు?"

"మీ తత్త్వం నాకు తెలీదూ?" అని నవ్వుతూ ఆమె పుస్తకాలు తీసుకొని వెళ్లిపోయింది.

సౌందర్యాన్నిచూసి కలవరపడే నాలోని మానసిక దౌర్బల్యాన్ని యీమె కనిపెట్టిందన్నమాట! యింతకూ ఆమె ఎవరో చెప్పనేలేదు.

ఆ సాయంత్రం సుమిత్ర తిరిగివచ్చి "పిక్చరుకు వెళదాం. వస్తారా?" అంది

"రమ్మంటే వస్తాను"

"నళినిమాత్రం మనతో రాదు." అంది కొంటెగా!

"ఆమెనుగురించి మిమ్మల్ని నేనేమీ అడగలేదే!" అన్నాను నవ్వుతూ!

"మీరు అడగకపోయినా నేను చెబుతున్నాను!" అంది హేళనగా.

పురుషుడిలోని దౌర్బల్యాన్ని కనిపెట్టిన తరవాత స్త్రీలు యీరకంగా ప్రవర్తిస్తూవుంటా రెందుకో! దీనివల్ల వాళ్ళకేమైనా ఆనందం కలుగుతుందేమో!

చివరకు పర్యవసానం ఆరాత్రి పిక్చరుకు ముగ్గురం కలిసివెళ్లాం. నళినీ సుమిత్రలది ఒకేవూరు. నళిని యింతకాలం వాళ్ళ అక్కగారి యింట్లోవుండేది. వాళ్లకు బదిలీ అయిపోయినందువల్ల ఆమెఅక్క ఆమెను సుమిత్రతో కలిసి వుండడానికి ఏర్పాట్లుచేసి వెళ్లిపోయింది. తనతో కలిసి చదువుకోడానికి జతదొరికినందుకు సుమిత్రకూడా సంతోషించింది. యీ విషయాలన్నీ వాళ్ళ మాటల్నిబట్టి ఆరాత్రి తెలుసుకోగలిగాను.

సుమిత్ర విషయంలో కలిగిన భంగపాటును నేనింకా మరిచిపోలేదు. నళిని గురించి నేనేవిధమైన ఆతృత కనబరచకపోవడానికికూడా కారణం అదే! నళిని తత్వంమాత్రం అందుకు వ్యతిరేకంగా వుంది. ఆమె సుమిత్రకంటే రెట్టింపు పరిచయం వున్నదానిలా నాతో మాట్లాడుతూ వుండేది. నళినిని అర్థంచేసుకోవడానికి నాకు చాలాకాలం పట్టింది. సుమిత్ర ఏ స్నేహితురాలింటికైనా వెడుతూ తనని రమ్మని పిలిచినా నళిని ఆమెతో వెళ్లేదికాదు. సుమిత్ర మాతో వున్నంతకాలం ఆమె ప్రవర్తన ఒక విధంగా వుండేది. సుమిత్ర లేనప్పుడు మరోవిధంగా వుండేది. సుమిత్రమీద నళినికిగల గౌరవభావమే అందుకు కారణం అనుకొనేవాణ్ణి. వీలైనంతవరకూ ఆమె సుమిత్రనుండి తప్పించుకొని నాతో ఒంటరిగా వుండడానికి ప్రయత్నించేది. నళిని ఒంటరిగా నాతో వున్నప్పుడు నాలో నాకు, తెలియని ఉత్సాహం ఏదో కనిపిస్తూవుండేది. ఆమెతో ఎంతసేపు మాట్లాడినా యింకా మాట్లాడాలనే వుండేది. ఆమె కనిపించడం ఒకక్షణం ఆలస్యమైతే నామనసు కలవరపడేది.

ఒకనాడు నళిని సోఫాలో నన్ను రాచుకుంటూ కూర్చొని వున్నసమయంలో సుమిత్ర గదిలో అడుగుపెట్టింది. యిద్దరం తొందరగాలేచి నుంచున్నాం. మారహస్యం సుమిత్రకు తెలిసిపోయినందుకు చాలా బాధపడ్డాం. ఆమె ఏమంటుందోనని భయపడ్డాను. ఆమె ముఖంలోకి చూశాను. ఆమె మాత్రం

> "లోకంలో నీతిదాయకమైన పుస్తకాలూ, అవినీతికరమైన పుస్తకాలూ లేవు. పుస్తకాలు బాగా రాయబడినవి; బాగా రాయబడనివీను— అంతే!"
>
> —ఆస్కార్ వైల్డ్.

మా విషయం ఏమీ గమనించనట్లు మాట్లాడి వెళ్ళిపోయింది. నా భయం కొంత తగ్గింది.

సుమిత్ర మా ఆనందానికి అడ్డు నిలుస్తుందని తలచాను. కాని అటువంటిదేమీ జరగలేదు. కాలం గడిచేకొద్దీ సుమిత్ర మీద నాకు గౌరవభావం ఎక్కువ కాసాగింది. పదినెలలూ పదిరోజులలా గడిచిపోయాయి. సెలవులకు సుమిత్ర నళిని వాళ్ల వూరికి ప్రయాణమయ్యారు. యిద్దర్నీ ట్రైనెక్కించి, ట్రైన్ నాకంటికి కనిపించేవరకూ చూసి ఒంటరిగా నా లాడ్జి చేరుకున్నాను.

నళినీ, సుమిత్రలు లేని ఆభవనం అడవిలా కనిపించింది. మొదటి కొన్నిరోజుల వరకూ యీ ఒంటరితనాన్ని, నిశ్శబ్దాన్ని భరించలేక పోయాను. ఎన్నో కష్టాలను ఎదుర్కొగలిగిన నేను యీ స్వల్పమైన ఎడబాటును తట్టుకోలేక పోయానంటే నాకే ఆశ్చర్యంగా వుంది. ఎందుకో ప్రణయం మానవుణ్ని సమూలంగా మార్చివేస్తుంది!

రెండు నెలలు గడిచిన తర్వాత సుమిత్ర నుండి నాకో ఉత్తరం వచ్చింది. అది బహుశా సుమిత్ర పెళ్లికి ఆహ్వానమై వుండవచ్చు. ఆ ఉత్తరం చదవాలనే ఆతృత నాకు రవంతైనా కలగలేదు. ఆ వుత్తరాన్ని చూడకుండానే మడిచి జేబులో పెట్టుకున్నాను. నా పనులన్నీ పూర్తిఅయిన తరవాత ఆరాత్రి తాపీగా ఉత్తరం విప్పాను.

'.....మీరు ఏ విధమైన దిగులు, విచారం లేకుండా హాయిగా రోజులు గడుపుతున్నారనుకుంటాను. మీగురించి మిమ్మల్ని ఎన్నోసార్లు అడుగుదామనుకున్నాను. కాని అడగలేక పోయాను. మీరు ఎవరో నాకు చివరిరోజులవరకూ తెలీదు. చివరి రోజులలో మాత్రం నాకెలా తెలిసిందనా మీ సందేహం? ఒకనాడు మీరు లేని సమయంలో మీ గదికి వచ్చాను. టేబిలుమీద డైరీ కనిపించింది. మీరు ఏఆశయాలతో యిల్లువిడిచి యీ పట్నంలో రహస్యంగా జీవితం గడుపుతున్నారో తెలుసుకున్నాను. మీతో పరిచయం సంపాదించ గలిగినందుకు నాలో నేను గర్వపడ్డాను.

'మరో విచిత్రమైన వార్త యిక్కడ రాయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. నళిని నా స్నేహితుడు మూర్తిని ప్రేమించింది. వాళ్ళిద్దరికీ ఈరోజున వివాహం జరిగిపోయింది.

'మిమ్మల్ని తప్పుగా అర్థం జేసుకున్నందుకు చాలా విచారిస్తున్నాను. మీదగ్గర నుంచి ఉత్తరం అందినవెంటనే పట్నం బయలుదేరి వస్తాను. మీ ఉత్తరంకోసం ఎదురు చూస్తూ వుంటాను.

సుమిత్ర'

ఆఉత్తరాన్ని ముక్కలుముక్కలుగా చింపి పారేశాను. సుమిత్రకు యీనాటికీ నేను జవాబు రాయలేదు! ★

"కళలన్నిటిలోకీ నాట్యకళ అతి సుందరమైనదీ, అత్యుత్తమమైనదీ, మనిషిని మార్చగలిగేదీను. అది జీవితాన్ని ప్రతిబింబింప చేసేదికాదు; అది జీవితమే!"

—హేవలాక్ ఎల్లీస్.